మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం
05 అక్టోబర్ 2026
పేజీలు : 4
@mvaartanews
www.mivaartanews.com

# 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలి

**– రైతుల కష్టాలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి: బీఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు**

**చర్ల, అక్టోబర్ 4 మీ వార్తా ప్రతినిధి :**

తెలంగాణలో రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చర్ల మండల బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రైతులకు నిరంతరాయంగా 24 గంటల విద్యుత్ అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసం 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేసి వ్యవసాయ రంగానికి అండగా నిలిచారని అన్నారు. విద్యుత్‌పై ఆధారపడి జీవిస్తున్న రైతులు, కార్మికులు, ఇతర వర్గాల ప్రజలకు నిరంతర విద్యుత్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రైతు భరోసా రూ.15 వేలు, కౌలు రైతులకు కూడా రైతు భరోసా వంటి అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ప్రస్తుతం రైతులకు అవసరమైన సమయంలో విద్యుత్ అందక పంటలకు నీరు పెట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

మొగళ్లపల్లి రైతు నేదూరు సత్యనారాయణ మాట్లాడుతూ.. విద్యుత్ కోతల కారణంగా వ్యవసాయం తీవ్రంగా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం 7 గంటలకు విద్యుత్ ఇచ్చి సాయంత్రం 5 గంటలకు నిలిపివేస్తున్నారని, మధ్యలో పలుమార్లు సరఫరా నిలిచిపోవడంతో సుమారు 10 గంటల విద్యుత్ కూడా పూర్తిస్థాయిలో అందడం లేదన్నారు. విద్యుత్ సమస్యపై అధికారులకు ఫిర్యాదు చేస్తే ఎల్‌సీ (లైన్ క్లియరెన్స్) వంటి కారణాలు చెబుతూ ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. విద్యుత్ కొరత కారణంగా రోజుకు రెండు ఎకరాల పంటకు కూడా సక్రమంగా నీరు పెట్టలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు నాణ్యమైన బొగ్గు సరఫరా చేయకపోవడం వల్ల విద్యుత్ ఉత్పత్తి తగ్గుతోందని దొడ్డి తాతారావు ఆరోపించారు. 130 కేవీ విద్యుత్ లైన్ భద్రాచలం, వెంకటాపురం ప్రాంతాల్లో దూరంగా ఉండటం వల్ల కూడా కొన్ని సాంకేతిక సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం విద్యుత్ సమస్యను పరిష్కరించడంలో విఫలమవుతున్నందున ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

ఇకనైనా ప్రభుత్వం స్పందించి రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌ను నిరంతరాయంగా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల తరఫున బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని దొడ్డి తాతారావు హెచ్చరించారు.

# రాధా రాగమాలిక ఈవెంట్

# మనసులను రంజింపజేసిన గాన రవళి--30.

**– రాధా నాయుడు అధ్యక్షతన ఘనంగా సంగీత గానలహరి ముఖ్య అతిథిగా వి.వి. రెడ్డి.**

**ఖమ్మం, అక్టోబర్ 04 మీ వార్త ప్రతినిధి :**

ఖమ్మం పట్టణములు స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో గాన రవళి--30 నిర్వహణలో రాధా రాగమాలిక పేరుతో ప్రత్యేక సంగీత గానలహరి కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. రాధా నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వి.వి. రెడ్డి, విశిష్ట అతిథులుగా జయ లక్ష్మీనారాయణ, నందిగామ రాజ్ కుమార్, సెలవోజు చంద్రమౌళి, ఎం. గిరిజాదేవి, హాజరై కళాకారులను, సంగీతాభిమానులను అభినందించారు.సంగీతం అనేది కేవలం వినోదానికి మాత్రమే పరిమితం కాకుండా మనసుకు ఆహ్లాదాన్ని,ఆలోచనలకు ప్రశాంతతను అందించే గొప్ప కళారూపం. ఈ నేపథ్యంలో రాధా రాగమాలిక కార్యక్రమం సంగీత ప్రియులకు మధురానుభూతిని కలిగించేలా సాగింది. గాయకుల స్వరాలు, సంగీత వాయిద్యాల సమన్వయం, కళాకారుల ప్రతిభ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ముఖ్యంగా పాతతరం మధుర గీతాల నుంచి నేటి తరానికి చేరువైన పాటల వరకు సంగీతాన్ని అందించడం ద్వారా వివిధ వయసుల ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. సంగీతం ద్వారా తరాల మధ్య అనుబంధాన్ని పెంపొందించడంతో పాటు






తెలుగు సాంస్కృతిక విలువలను పరిరక్షించాల్సిన అవసరాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.గాన రవళి--30 వంటి కార్యక్రమాలు స్థానిక కళాకారులకు వేదికను అందించడంతో పాటు సంగీతాభిమానులను ఒకే వేదికపైకి తీసుకువస్తాయి. కళను, కళాకారులను ప్రోత్సహించడం ద్వారా మన సాంస్కృతిక వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్లవచ్చని నిర్వాహకులు సూచించారు.

కార్యక్రమం సంగీత ప్రియుల ప్రశంసలు అందుకుంటూ ఆహ్లాదకర వాతావరణంలో కొనసాగింది.

ఈ కార్యక్రమంలో గాయని గాయకులు కీర్తన,ఎం స్వప్న, పల్లపు లక్ష్మీ ప్రసన్న, పంజా మాలతి నాయుడు, విజయ ఫణి కుమార్, శ్రావణ్ కుమార్, నాగభూషణం, శంకర్, ఉయ్యాల శేఖర్, తుంగ వెంకటేశ్వరరావు, గద్దల కుటుంబరావు, భీమాల వినోద్, ఎం ప్రమీల,వి కళ్యాణి, ఎం సురేఖరవి, రమ, శకుంతల, నవీన్, ముల్లపురి లక్ష్మయ్య, జడ్సూరి వెంకటేశ్వర్లు, బి ముత్యం, జి ఎల్లయ్య, జి సుధాకర్, టి దేవమని, కే శ్యాముందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ సమస్యల పరిష్కారానికి తహసీల్దార్ కార్యాలయ ముట్టడి

**– తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్**

**చర్ల, అక్టోబర్ 4: మీ వార్తా ప్రతినిధి**

చర్ల మండలంలో ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ త్వరలో చర్ల తహసీల్దార్ కార్యాలయాన్ని తుడుందెబ్బ ఆధ్వర్యంలో ముట్టడించనున్నట్లు తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ తెలిపారు.

చర్ల మండల తుడుందెబ్బ అధ్యక్షుడు పూనెం రవికిరణ్ అధ్యక్షతన శనివారం సాయంత్రం నిర్వహించిన సమావేశంలో పూనెం వరప్రసాద్ మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీల సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. చర్లలో నెలకొన్న పరిస్థితులు చూస్తుంటే ఇది భారతదేశంలో భాగమేనా అనే ఆవేదన కలుగుతోందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్, 1/70 చట్టం, 1996 పేసా చట్టం అమల్లో ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా వలస గిరిజనేతరులు ఎటువంటి అనుమతులు లేకుండా, సరైన రెవెన్యూ రికార్డులు లేకుండా గ్రామకంఠం, ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. ఈ సమస్యలపై తుడుందెబ్బ ఆధ్వర్యంలో పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ తగిన చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు.



రెవెన్యూ వ్యవస్థలో జీపీఓ (GPO) తీరుపై కూడా ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆదివాసీల హక్కులు, భూముల పరిరక్షణ, చట్టాల అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

మండలంలోని సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే తహసీల్దార్ కార్యాలయ ముట్టడి తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చర్ల మండలంలోని ప్రతి ఆదివాసీ గ్రామం, గూడెం నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో తుడుందెబ్బ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు వాసం ముసలయ్య, ప్రధాన కార్యదర్శి కోరం బిక్షపతి, చర్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కలం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పురిటి ప్రశాంత్, కార్యదర్శి అలెం కిషోర్, సహాయ కార్యదర్శి తాటి శ్రీను, ఆర్గనైజేషన్ సెక్రటరీ మడప అనిల్ కుమార్, కోశాధికారి సోడి రవీంద్ర, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌లు కోరం వేణు, ఇర్ప అరుణ్ తేజ్, సహాయ కార్యదర్శి మోడేం సాగర్, ఆర్గనైజేషన్ సెక్రటరీ సోయాం సీతారాములు, కార్యదర్శి పర్శిక వినయ్, పూనెం రాంబాబు, తుర్రం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## లిపాండవుల గుట్టకు పూర్వ వైభవం తీసుకురావాలి

**ములకలపల్లి అక్టోబర్ 4 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**



ములకలపల్లి మండలం నల్లముడి గ్రామంలోని పురాతన పాండవుల గుట్టను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతెవాడ ఎమ్మెల్యే సోదరులు సత్యనారాయణ కర్మ ఆధ్వర్యంలో వచ్చిన ప్రత్యేక బృంద సభ్యులతో కలిసి పరిశీలించారు. పాండవుల గుట్ట ప్రాంతంలోని చారిత్రక ప్రదేశాలను బృందం పరిశీలించింది ఈ ప్రాంతానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యతను గుర్తించి పురాతన ఆలయాలు దేవాలయాలను



పరిరక్షించడంతో పాటు వాటి విశిష్టతను ప్రజలకు తెలియజేసే విధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పాండవుల గుట్టకు పూర్వ వైభవం తీసుకువచ్చేలా అభివృద్ధి చేయడానికి ప్రణాళిక రూపొందించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఈ ప్రాంతాన్ని చారిత్రక ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసే అవకాశాలపై కూడా పరిశీలన చేయనున్నట్లు తెలిపారు. పురాతన కట్టడాలు ఆలయాల పరిరక్షణకు ప్రభుత్వ సహకారం తీసుకుని భవిష్యత్ తరాలకు ఈ చారిత్రక సంపదను అందించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు.

## ఎస్ఎఫ్ఎస్ విద్యార్థి చిగుర్తి యశ్వంత్‌కు అండర్ 19 నెట్‌బాల్‌లో ప్రతిభా గుర్తింపు.

**– కొత్తలింగాల గ్రామనికి చెందిన విద్యార్థి నెట్‌బాల్ సెలక్షన్లలో అర్హత సాధించిన యశ్వంత్.**

**ఖమ్మం, అక్టోబర్ 04, మీ వార్త ప్రతినిధి.**



ఖమ్మం, ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్ విద్యార్థి చిగుర్తి యశ్వంత్ క్రీడా రంగంలో తన ప్రతిభను చాటుకున్నాడు. హార్వెస్ట్ స్కూల్లో నిర్వహించిన అండర్19 నెట్‌బాల్ సెలక్షన్లలో అర్హత సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, తన గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ రాజారెడ్డి,పాఠశాల యాజమాన్యం యశ్వంత్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

## గడప గడపకు సంక్షేమ ఫలాలు.

**– రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**

**– 216 మంది లబ్ధిదారులకు రూ. 1,02,51,000 విలువ గల సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన మంత్రి.**





**ఖమ్మం, అక్టోబర్ 4,మీ వార్త ప్రతినిధి.**

గడప గడపకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక శ్రీ శ్రీ సర్కిల్ వద్ద గల తన నివాసంలో ఖమ్మం రూరల్, ఎదులాపురం మునిసిపాలిటీ పరిధిలోని 216 మంది లబ్ధిదారులకు ఒక కోటి 2 లక్షల 51 వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఇందులో ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 51 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 70 మంది, ఖమ్మం రూరల్ మండలం పరిధిలోని 95 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆపదలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, పేదల కన్నీళ్లు తుడవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరుపేదలకు వైద్య ఖర్చుల భారం కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధిని వేగంగా అందిస్తున్నామన్నారు. అలాగే ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి పథకం ఎంతో ఆసరాగా నిలుస్తోందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ



**కారేపల్లి, అక్టోబర్ 4 మీ వార్త ప్రతినిధి**

సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన మూడ్ లక్ష్మా ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబానికి మాదారం బీఆర్ఎస్ పార్టీ గ్రామ, మండల కమిటీల ఆధ్వర్యంలో ఆదివారం కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని వితరణ చేశారు. ఇంటి పెద్దదిక్కును కోల్పోయిన ఆ కుటుంబానికి అవసరమైన సమయంలో సహకారం అందించాలనే ఉద్దేశంతో ఈ సాయం చేసినట్లు పార్టీ నాయకులు తెలిపారు. సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాదారం గ్రామ శాఖ అధ్యక్షుడు కిలారి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ అజ్మీర రవి, 8వ వార్డు సభ్యుడు పాయం మునేందర్, బర్మావత్ కోటి, బర్మావత్ వీరన్న, బర్మావత్

# 'సేవ్ డెమోక్రసీ' వారోత్సవాలను విజయవంతం చేయాలి

- కాంగ్రెస్ శ్రేణులకు జిల్లా నాయకత్వం పిలుపు

**దమ్మపేట అక్టోబర్ 4 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**

ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల సంరక్షణ, ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో అక్టోబర్ 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న 'సేవ్ డెమోక్రసీ' వారోత్సవాలను దమ్మపేట మండలంలో విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పీసీసీ, డీసీసీ నాయకత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే మార్గదర్శకత్వంలో నిర్వహించనున్న ఈ వారోత్సవాల్లో మండల స్థాయి నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, బూత్ లెవల్ ఏజెంట్లు , సర్పంచులు, అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సోషల్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. అక్టోబర్ 5వ తేదీన బూత్ లెవల్ ఏజెంట్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, సర్పంచులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లి 'సేవ్ డెమోక్రసీ' కార్యక్రమం యొక్క ఉద్దేశ్యం, ప్రజాస్వామ్య పరిరక్షణ ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 6వ తేదీన కూడా మండల, గ్రామ స్థాయిలో కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమానికి ప్రజల మద్దతును కూడగట్టాలని సూచించారు. అక్టోబర్ 7వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక ఎంఆర్ఓ కార్యాలయం వద్ద 'సేవ్ డెమోక్రసీ' అంశంపై మెమోరాండం సమర్పించే కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ లెవల్ ఏజెంట్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. అక్టోబర్ 8వ తేదీన కొత్తగూడెంలో నిర్వహించనున్న అఖిలపక్ష ప్రజాస్వామ్య పరిరక్షణ మార్చ్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణ పట్ల తమ నిబద్ధతను చాటాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఈ 'సేవ్ డెమోక్రసీ' వారోత్సవాలను విజయవంతం చేయడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యతగా భావించాలని నాయకులు పేర్కొన్నారు. పీసీసీ, డీసీసీ నాయకత్వం, జిల్లా కాంగ్రెస్ పార్టీ మరియు స్థానిక ఎమ్మెల్యే గారి మార్గదర్శకత్వంలో నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో కాంగ్రెస్ శ్రేణులు సమన్వయంతో, క్రమశిక్షణతో, ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కక్కిరాల రమేష్ , మండలప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాసరావు కోరారు.

# ముక్తి సాంబశివరావు సేవలు మరువలేనివి

- తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి





**కామేపల్లి, అక్టోబర్ 4 మీ వార్త ప్రతినిధి:**

మండల కేంద్రమైన కామేపల్లి కి చెందిన యువజన కాంగ్రెస్ ఇల్లందు నియోజకవర్గ నాయకులు, ఆదివాసి ఉద్యమ నేత, జర్నలిస్ట్ ముక్తి సాంబశివరావు మృతి తీరని లోటు అని తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం నిర్వహించిన సాంబశివరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల లు వేసి నివాళులర్పించి సేవలను కొనియాడారు. సాంబశివరావు సతీమణి జ్యోతి, తండ్రి ముత్తయ్య, అతని చెల్లెకు మనో ధైర్యం కల్పించారు.అండగా ఉంటామని పేర్కొన్నారు. అదే విధంగా సాంబశివరా వు చిత్రపటానికి కామేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిలుముల రమేష్, ప్రధాన కార్యదర్శి షేక్ ఇబ్రహీం, గౌరవ సలహాదారులు కోటగిరి రాము, రాయల బిక్షమయ్య, చినుముల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, ఇనపనూరి చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.సాంబ మృతి తీరనిలోటని వారి సేవలు చిరస్మరణీయమ న్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు అజ్మీర రాందాస్ నాయక్, అజ్మీర అర్జున్, ఉపసర్పంచ్ అజ్మీర నాగమణి, రవి,ఆర్కే పురం సర్పంచ్ అజ్మీర ద్వాలి చిన్న నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు భూక్య సీతారాములు, సూదనపు కోటయ్య, అజ్మీర భాస్కర్, అజ్మీర శివ, భూక్య నరేష్,ఆలోత్ శివ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వరికొల్లు సైదులు, లావుడియా వినోద్,గుండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓసియానికి పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో ఘనంగా బుక్ లాంచ్ ఈవెంట్.

- సాహిత్యాభివృద్ధికి పుస్తకాలు వారధులు.
- రచయితల ఆలోచనలకు పాఠకుల ఆదరణ అవసరం.

పుస్తక రచయితలు ఫణీంద్ర పసుమర్తి, మర్రి సాయి రాహుల్.





**ఖమ్మం, అక్టోబర్ 04,మీ వార్త ప్రతినిధి.**

ఖమ్మం నగరంలోని వంశీ ఎంపైర్ హోటల్‌లో ఓసియానికి పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో బుక్ నిర్వాహకులు ఫణీంద్ర పసుమర్తి, మర్రి సాయికుమార్ ఆధ్వర్యంలో బుక్ లాంచ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. సాహిత్యం, పుస్తక ప్రచురణ రంగాల అభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, ఖమ్మం ఏసిపి విజయ్ బాబు, స్పెషల్ గెస్ట్‌గా డాక్టర్ రమేష్ కళ్యాణ్,చల్ల శ్రీ గౌరీ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా నూతన పుస్తకాన్ని ఆవిష్కరించడం ద్వారా రచయితల సృజనాత్మక ఆలోచనలను పాఠకులకు చేరువ చేయడంలో ప్రచురణ సంస్థల పాత్ర ఎంతో కీలకమని వక్తలు పేర్కొన్నారు. ఈ పుస్తకంలో ప్రేమ గొప్పతనాన్ని తెలియపరుస్తుందని రెండవ పుస్తకంలో కాశి లో జరిగిన అనేకమైన అద్భుతాలను వివరిస్తుందని పుస్తక నిర్వాహకులు తెలియజేశారు. పుస్తకం అనేది కేవలం అక్షరాల సమాహారం కాదని, సమాజాన్ని ఆలోచింపజేసే శక్తివంతమైన సాధనమని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో పుస్తక పఠనం



తగ్గుతున్నప్పటికీ, మంచి సాహిత్యానికి ఎప్పటికీ ఆదరణ ఉంటుందని, యువతలో పఠనాసక్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. రచయితల ప్రతిభను గుర్తించి వారికి ప్రోత్సాహం అందించడం ద్వారా తెలుగు సాహిత్యాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లవచ్చని అన్నారు. కార్యక్రమం సందర్భంగా పుస్తక ఆవిష్కరణతో పాటు సాహిత్యాభిమానులు, రచయితలు, ప్రముఖులు పరస్పరం అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ బుక్ లాంచ్ ఈవెంట్ ఖమ్మం సాహిత్య, ప్రచురణ రంగంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో బంధుమిత్రుల ఆధ్వర్యంలో చిన్ననాటి మిత్రులు పాల్గొని వారిరువురికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదేకాదు జీవితంలో అనేకమైన మైలురాళ్లు చేరుకోవాలని వారు ఆకాంక్షించారు.

# నేడు ముచ్చర్ల సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరా కు అంతరాయం

- కొత్త లింగాల ఏఈ ఎన్. శ్రీనివాసులు



**కామేపల్లి, అక్టోబర్ 4 మీ వార్త ప్రతినిధి :**

కామేపల్లి మండలం ముచ్చర్ల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని ముచ్చర్ల టౌన్ ఫీడర్,సాతానిగూడెం ఫీడర్, బి ఎన్ బంజర ఫీడర్,మద్దులపల్లి ఫీడర్ లకు,సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు,వ్యవసాయ మోటార్లకు,ఇండ్లకు సోమవారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు కొత్త లింగాల ఏఈ ఎన్.శ్రీనివాసులు ఆదివారం తెలిపారు. మరమ్మతుల దృష్ట్యా ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదన్నారు.ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు, రైతులు, ప్రజలు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

# మత్స్య సోసైటీ నుంచి ముగ్గురు శాశ్వతంగా తొలిగింపు.

- 314 మంది సభ్యులను తొలిగించే కుట్రకు ఆజ్యంపోస్తున్నారు.
- సంఘం పై తప్పుడు ఆరోపణల పై న్యాయపోరాటం చేస్తా
- చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక అధ్యక్షుడు మహ్మద్ ఖాసిం.





**నేలకొండపల్లి అక్టోబర్ 4 మీ వార్త ఆర్ సి**

చెరువుమాధారం మత్స్య సోసైటీ సంఘం వ్యతిరేక కార్యలాపాలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యులను సంఘం నుంచి శాశ్వతంగా తొలిగిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు మహ్మద్ ఖాసిం పేర్కోన్నారు. ఆదివారం సంఘం డైరెక్టర్లతో కలిసి విలేకర్ల సమావేశం ను నిర్వహించారు. ఇటీవల సంఘం పై, తన వ్యక్తిగతంగా అసత్య ఆరోపణలు చేసి తన ప్రతిష్ట ను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కోట్యా నాయక్ తన వ్యక్తిగత స్వాలభం కోసం తప్పుడు . ప్రచారం చేస్తున్నారని అన్నారు. చెరువు శిఖం కంటే ఎక్కువ గా 314 మంది సభ్యులు ఉన్నారని వారిని తొలిగించాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయటం సబబు కాదన్నారు. సోసైటీ ని నమ్ముకుని జీవించే వారి పొట్ట కొట్టటం ఎంత వరకు సబబు అన్నారు.. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించారని...ఎన్నికలలో తమ పాలకవర్గం ఎన్నికైనట్లు తెలిపారు. పాలకవర్గం ను రద్దు చేయాలని కోరటం అవగాహన రాహిత్యం అన్నారు. చేపల వేట విషయంలో పాలకవర్గం ఎక్కడా కూడ అవకతవకలకు పాల్పడలేదన్నారు. సభ్యుల నుంచి రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు వసూలు చేశారని ఆరోపణలు చేయటం సిగ్గుచేటు అన్నారు. కొత్త సభ్యుల చేర్చుకున్నది తాను అధ్యక్షుడుగా ఉన్న సమయం కాదన్నారు. నా కుటుంబం పై వ్యక్తిగత ఆరోపణలు చేయటంను తీవ్రంగా ఖండిస్తూ వారి పై పరువు నష్టం దావా వేయనున్నట్లు తెలిపారు. సోసైటీ కి విరుద్ధంగా వ్యహరిస్తూ... తీవ్ర నష్టం చేస్తున్న పాల్తీయా కోట్యా, తేజావత్ శ్రీను, యడవల్లి సైదులు లను సంఘం నుంచి శాశ్వతంగా తొలిగించాలని సంఘం ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు తెలిపారు. అంతే కాకుండా వీరి పై న్యాయ పోరాటం చేస్తామన్నారు. 314 మంది మత్స్యకారుల జీవితాలతో ఆడుకోవాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ విలేకర్ల సమావేశంలో సోసైటీ ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, డైరెక్టర్స్ బోయిన బలరాం, బీ.శేషయ్య, యం.కోటేశ్వరరావు, కె.తిరపయ్య లు ఉన్నారు.

# వికాస వేదిక సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో నాలుగు కొత్త పుస్తకాల పరిచయం

- సమ్మేళనం లో సభికులను ఆకట్టుకున్న కొత్తపల్లి కృష్ణారావు కవిత




**కామేపల్లి, అక్టోబర్ 4 మీ వార్త ప్రతినిధి :**



వికాస వేదిక సాహిత్య సంస్థ ఖమ్మం ఆధ్వర్యంలో విశ్రాంత రసాయన శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ కాసర్ల రంగారావు కలం నుండి జాలువారిన (4) పుస్తకాల పరిచయ కార్యక్రమం ఆదివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది.ఈ సభా కార్యక్రమం ప్రముఖ కవి వికాస వేదిక గౌరవాధ్యక్షు డు బుక్కా సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది.వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు నంది అవార్డు గ్రహీత సాధనాల వేంకట స్వామినాయుడు భాషాంజలి నానోల పుస్తకాన్ని, తెలుగు వెలుగులు.. గ్రంథాన్ని ప్రముఖ కవి తెలుగు అధ్యాపకుడు డాక్టర్ అమ్మిన శ్రీనివాస రాజు,ఊర్వశి తో సంభాషణలు.. పుస్తకాన్ని అవధానం రఘు కుమార్,"అక్షర శిల్పాలు" అనే పుస్తకాన్ని ప్రముఖ కవి, పాత్రికేయుడు నల్లమోతు తిరుమల సమీక్షించారు. ఈ సభా వేదిక లో వికాస వేదిక ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్, యడవల్లి శైలజ, తిరునగరి శ్రీనివాస్ పాల్గొన్నారు.అనంతరం జరిగిన కవి సమ్మేళనం లో కొత్తపల్లి కృష్ణారావు " ఋతువులు ఘోషిస్తున్నా యి" అన్న కవిత వినిపించి సభికులను ఆకట్టుకోవడం జరిగింది.ఇంకా ఈ కవి సమ్మేళనం లో మధుశ్రీ, మలిశెట్టి కృష్ణ మూర్తి, గరిడేపల్లి శోభనాద్రి, మందుల వీరభద్రం, రెంటాల చిన హుస్సేన్, అంగోతు జయవాసు, వల్లభోజు నరసింహాచారి, సిహెచ్ వీరబాబు,రెళ్ళ శ్రీనివాస్ తమ కవితలను వినిపించి కవులను, సభికులను ఆకట్టుకోవడం జరిగింది.

# కామేపల్లి లో పిచ్చి కుక్కల స్వైర విహారం

- పలువురినీ గాయపరిచిన కుక్కలు
- భయాందోళన చెందుతున్న గ్రామస్తులు



**కామేపల్లి, అక్టోబర్ 4 మీ వార్త ప్రతినిధి :**

కామేపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో పిచ్చి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి.అడ్డు వచ్చిన వారిని కాటేసి గాయపరుస్తు న్నాయి.ఆదివారం కొర్ర తండాలో బాలుడు తో పాటు పలువురిని గాయపరిచాయి. విచ్చలవిడిగా కుక్కలు స్వైర విహారం చేస్తూ అడ్డు వచ్చిన వారిపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. దీంతో పిల్లలతో పాటు గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు.తక్షణమే పిచ్చికుక్కల బెడదను నివారించాలని తద్వారా ప్రజల నిండు ప్రాణాలను కాపాడాలని, భయాందోళనలు తొలగించాలని స్థానికులు డిమాండ్ చేశారు.ఈ విషయమై పంచాయతీ పాలకవర్గం, సంబంధిత అధికారులు పిచ్చికుక్కల బెడదను నివారించాలని కోరారు.కాగా కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పిచ్చి కుక్కలు కరిచి గాయపరిచే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని గాయపడిన బాధిత కుటుంబీకులు, పలువురు ఈ సందర్భంగా కోరారు.







## గర్గుల్‌లో ఘనంగా అవతార్ మెహర్ బాబా సెంటర్ 34వ వార్షికోత్సవ వేడుకలు

ప్రేమ, సత్య సందేశాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు

**కామారెడ్డి :** కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని అవతార్ మెహర్ బాబా సెంటర్ 34వ వార్షికోత్సవ వేడుకలను అక్టోబర్ 4న భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మెహర్ బాబా బోధించిన ప్రేమ, సత్యం, సేవ, ఆధ్యాత్మికత వంటి సందేశాలను ప్రజలకు చేరవేసేలా రోజంతా వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. వార్షికోత్సవ వేడుకలు ఉదయం 7 గంటలకు పుష్పమాల అలంకరణ, ప్రార్థన, హారతి కార్యక్రమాలతో ప్రారంభమవుతాయి. ఉదయం 7.15 గంటలకు ధుని కార్యక్రమం నిర్వహించనున్నారు. అనంతరం 7.30 గంటలకు సప్తవర్ణ పతాకావిష్కరణ కార్యక్రమం ఉంటుంది. 7.45 గంటలకు భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయనున్నారు. ఉదయం 8.30 గంటలకు మెహర్ బాబా పల్లకి సేవ నిర్వహించనున్నారు. అనంతరం 10.15 గంటలకు వేదికపై స్వాగత ఉపన్యాసం ఉంటుంది. 10.20 గంటలకు గర్గుల్ సెంటర్‌కు చెందిన భక్తులు భజన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 10.30 గంటల నుంచి వివిధ మెహర్ బాబా కేంద్రాలకు చెందిన ప్రేమికులు భజనలు, ఆధ్యాత్మిక గీతాలు ఆలపించడంతో పాటు ప్రేమ, సత్యం, ఆధ్యాత్మిక జీవన విధానం వంటి అంశాలపై సందేశాలను అందించనున్నారు. ఈ సందర్భంగా మెహర్ బాబా బోధనలు, మానవత్వం, ప్రేమ, సత్యం, సేవా భావం వంటి విలువలను గుర్తుచేసుకుంటూ భక్తులు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. వివిధ ప్రాంతాల నుంచి మెహర్ బాబా ప్రేమికులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. మధ్యాహ్నం 1.15 గంటలకు కార్యక్రమానికి సంబంధించిన ప్రకటనలు, అనంతరం 1.30 గంటలకు హారతి నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 1.45 గంటలకు ప్రేమ విందు, మహాప్రసాదం కార్యక్రమంతో వార్షికోత్సవ వేడుకలు ముగియనున్నాయి. భక్తులు, మెహర్ బాబా అభిమానులు, ఆధ్యాత్మిక సాధకులు ఈ వేడుకల్లో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## పశువులకు గర్భకోశ చికిత్స శిబిరం

పశు వైద్యాధికారి టి. రామచందర్





**కామారెడ్డి :** గొల్లపల్లి గ్రామంలో పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి పశువులకు గర్భకోశ చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. మండల పశు వైద్యాధికారి డాక్టర్ టి.రామ్ చందర్ మాట్లాడుతూ పాడి పశువులలో వచ్చే గర్భకోశ వ్యాధులు, వాటి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు ప్రస్తుతం ఎల్ నినో వర్షాభావ ప్రభావంతో పశువులకు గడ్డి కొరత ఏర్పడే అవకాశం ఉంది కావున పాడి రైతులు పచ్చగడ్డి పెంచుకోవాలి అని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 28 పశువులకు చూడి పరీక్షలు, 8 పశు వులకు సాధారణ చికిత్సలు మరియు 10 దూడలకి నట్టల నివారణ మందులు వేయడం జరిగినది. ఈ శిబిరంలో గ్రామ సర్పంచ్ కిషన్ యాదవ్, వార్డు సభ్యులు, విఎల్ వో శ్రీనివాస్, జెవివో రాజ్ వీరయ్య , సిబ్బంది మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ఆకస్మిక తనిఖీ.

**లింగంపేట్ :** పోల్కంపేట్ గ్రామపంచాయతీ పరిధిలోని తండా ప్రాథమిక పాఠశాలలో



ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, హాజరు, పాఠశాల నిర్వహణ తదితర అంశాలను సర్పంచ్ దివిటి రమేష్ పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, పాఠశాలలో మౌలిక వసతులను మెరుగుపరచాలని సూచించారు. అనంతరం నాణ్యమైన భోజనం, గుడ్డు సక్రమంగా పెట్టాలని నిర్వాహకులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ అశోక్, విట్టల్, వార్డు మెంబర్స్ నరేష్ గౌడ్, సాయిలు, సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తండాలో గ్రామసభ

**లింగంపేట్ :** లింగంపేట మండలంలోని ఎల్లమ్మ తండాలో గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆ గ్రామ సర్పంచ్ దేగవత్ కల్లి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులపై చర్చించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులు సూచించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు, రైతుల పొలాలకు అవసరమైన ఫామ్ పాండ్లు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించి పనులు చేపట్టాలని గ్రామస్థులకు గ్రామపంచాయతీ కార్యదర్శి మమత వివరించారు. గ్రామ అభివృద్ధికి ప్రజలంతా సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.



# తెలంగాణ సాహిత్య గుమ్మం ఖమ్మం.

- తెలంగాణ కథా సాహిత్యం చారిత్రాత్మకమైంది.
- కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ప్రముఖ కవి, కథకులు డాక్టర్ నందిని సిధారెడ్డి.

ఖమ్మం, అక్టోబర్ 4,మీ వార్త ప్రతినిధి.

తెలంగాణ కథా సాహిత్యం చారిత్రాత్మకమైనది, జీవితమంత విశాలమైనదని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ప్రముఖ కవి రచయిత కథకులు తెలంగాణ సాహిత్య అకాడెమీ పూర్వ అధ్యక్షులు డా.నందిని సిధారెడ్డి అన్నారు. ఆదివారం ఖమ్మం కథా స్ఫూర్తి సాహిత్య ఉత్సవం,వేదిక ఫంక్షన్ హాల్లో కథా తెలంగాణ ప్రత్యేక కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ధరణికోట రమేష్ కుమార్, ప్రసేన్, సీతారాం, రవి మారుత్ సంపాదకత్వంలో వెలువడిన గుమ్మి తెలంగాణ కథా సంకలనాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ కథ విస్మరణ కు గురైందని ఆయన ఆవేదన చెందారు. తెలుగుకథలో తెలంగాణ కథా ఉంటుందని, 2003లోనే తెలంగాణ కథా సంకలనాన్ని కర్రమల్లారెడ్డి వెలువరించిన నేపథ్యం ఉందన్నారు . ఆ తరువాత సంగిశెట్టి శ్రీనివాస్, వెల్దండి శ్రీధర్ సంపాదకత్వలో తెలంగాణ కథను ముందుకు తెచ్చారన్నారు. దళిత, మైనార్టీ, ఆదివాసీల కథలు వస్తున్నాయని వెల్లడించారు. తెలంగాణ సాహిత్య గుమ్మం ఖమ్మం తెలంగాణ తొలి మలిదశల ఉద్యమం జరిగిన ఖమ్మం నుంచి గుమ్మి కథా సంకలనం రావడం చారిత్రాత్మకమైన అంశంగా అభివర్ణించారు. తొలుత కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు కవి, విమర్శకులు ప్రసేన్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సమావేశంలో ఖమ్మం కథా స్ఫూర్తి వేదిక కార్యదర్శి ధరణికోట రమేష్ కుమార్ లక్ష్యప్రకటనలో భాగంగా తెలంగాణ లో కథలేదనే విమర్శకు ధీటుగా కథ ఎంత విస్తృతంగా ఈ ప్రాంతం నుంచి వచ్చిందో తెలపడానికి గుమ్మి కథా తెలంగాణ ని తీసుకురావడంతో పాటు ఈ సంవత్సరం నుంచి కథా పురస్కారాలను అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం తెలంగాణ కథా పూర్వ వైభవాన్ని సాహిత్య ప్రస్థానాన్ని ముఖ్య వక్తగా పాల్గొన్న ప్రముఖ కవి విమర్శకులు తెలంగాణ సాహిత్య చరిత్ర రచయిత డా.సుంకిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ గురజాడ అప్పారావు కంటే ముందు నుంచి తెలంగాణ కథ మొదలైన చారిత్రక సామాజిక రాజకీయ సాంస్కృతిక విభిన్నతను సోదాహరణంగా వివరించారు. ప్రముఖ కథకులు ఆడెపు లక్ష్మీపతి తెలంగాణ కథా వస్తువైవిధ్యం శిల్ప ప్రత్యేకతల్ని తెలిపారు. గౌరవ అతిథిగా పాల్గొన్న కథారచయిత శిరంశెట్టి కాంతారావు తెలంగాణ కథ-కొత్త స్వరాలు అనే అంశంపై మాట్లాడారు. కుప్పిలి పద్మ, ఆప్త వాక్యం పలికారు. కవి కథకులు వంశీ కృష్ణ గుమ్మికథల ను సమీక్షించారు . సంపాదకులు రవిమారుత్, సీతారాం సంకలనం వెలువరించిన నేపథ్యాన్ని ప్రాధాన్యతలను తెలిపారు. రెండవసెషన్ లో గుమ్మి సంకలనంలో కథలు రాసిన 11 మంది రచయితలు తమ కథల నేపథ్యాన్ని వివరించారు . తెలంగాణ కథ గమనం, గమ్యం పానెల్ చర్చలో కొండపల్లి నీహారిణి , బి.వివిన్ స్వామి, నెల్లుట్ల



రమాదేవి తెలంగాణ కథ భాషా నిర్మాణం శైలి అభివ్యక్తి తెలంగాణ వర్తమాన కథకుల విశిష్టతలను చర్చలో భాగంగా విశ్లేషించారు.నలుగురికి కథాపురస్కారాల ప్రదానం ప్రముఖ కథా రచయిత్రులు స్వర్ణ కిలారి, గోడవతల ఊహ, సిక్కా రచయితలు గాజోజి నాగభూషణం జీవన సాఫల్యత" కొట్టం రామక్రిష్ణారెడ్డి "చీకటి యుద్ధం"కథా సంపుటాలకు ఖమ్మం కథా పురస్కారాలు 2026 అందుకున్నారు. తమ స్పందనలను తెలియజేశారు. కార్యక్రమంలో కథా రచయితలు మన్ ప్రీత్, అరుణ్ మన్నెఏలియా , అరుణ్ కుమార్, సిద్దెంకి యాదగిరి, గుడిపల్లి నిరంజన్
వనపట్ల సుబ్బయ్య ఎదిరేపల్లి కాశన్న తెలంగాణ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కవులు రచయితలు, స్థానిక కవులు ఇబ్రహీం నిర్గుణ్ శ్రీనివాస్ సూఫి, కన్నెగంటి వెంకటయ్య, నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, తోటి సుభాషిణి, మువ్వా జయశ్రీ, ఫణి మాధవి, రౌతు రవి, ఎన్.తిర్మల్ తదితర సాహిత్యాభిమానులు

# పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు ప్రాధాన్యం

ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ శ్రీదేవి

**కామారెడ్డి :** అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడంతో పాటు పారదర్శకమైన, స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించడమే అధికారుల ప్రధాన లక్ష్యమని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్, మున్సిపల్ పరిపాలన శాఖ కార్యదర్శి శ్రీదేవి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై అధికారులు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడిని ఓటరుగా నమోదు చేయాలని సూచించారు. ఓటర్ల నమోదు, జాబితా శుద్ధీకరణ ప్రక్రియలో అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, పౌరులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా తరలివెళ్లిన వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల ప్రకారం ఓటర్ల జాబితాను శుద్ధీకరించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే






దరఖాస్తులు, అభ్యంతరాలు, ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా ఓటు హక్కు పొందే యువతలో అవగాహన పెంచేందుకు పాఠశాలలు, కళాశాలల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ 78 శాతం పూర్తయినట్లు అధికారులు వివరించారు. పారదర్శకమైన, స్వచ్ఛమైన ఓటర్ల జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ శ్రీదేవి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీవో ప్రభాకర్, డిప్యూటీ శిక్షణ కలెక్టర్ రవితేజ, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికుల దోపిడి అరికట్టాలి





దేశాయి బ్రదర్స్ యాజమాన్యంపై ఫిర్యాదు
రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం
వివేక్ కు వినతి పత్రం అందజేత
తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్
యూనియన్ జేఏసీల ఆధ్వర్యంలో

**కామారెడ్డి :** బీడీ కార్మికుల పొట్టగొడుతు పదిరూపాయలు దోపిడీ చేస్తున్న దేశాయి బ్రదర్స్ యజమానియం పై చర్యలు తీసుకోవాలి. నిబంధనల మేరకుచర్యలు తీసుకోవాల్సిన లేబర్ అధికారులు దేశయి యాజమాన్యంతో కుమ్మక్కు..?

**జిల్లా లేబర్ అధికారుల పై చర్యలు తీసుకోవాలి**

తెలంగాణ ప్రగతిశీల బీడీవర్కర్స్ యూనియన్ మరియు రాజకీయ, బీడీవర్కర్స్ యూనియన్ జెఏసి ల ఆధ్వర్యంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ కు అందజేసిన వినతి పత్రంలో డిమాండ్ లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాజకీయ, బీడీవర్కర్స్ యూనియన్ జెఏసి కన్వీనర్ అన్వేష్ రెడ్డి,వి ప్రభాకర్ లు మాట్లాడుతు..తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కుటుంబ పరిశ్రమగా పేరుంది.ఈ పరిశ్రమలో ప్రధానంగా మహిళా బీడీ కార్మికుల ఎక్కువగా పని చేస్తా ఉంటారు.తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో పాటు కామారెడ్డి, కరీంనగర్,మెదక్, నిర్మల్, అదిలాబాద్, మహబూబ్ నగర్, లలో ప్రధానంగా ఈ పరిశ్రమ ఉంది. లక్షల్లో బీడీల రోలింగ్ చేస్తూ జీవిస్తున్న కార్మికులు ఉండగా, ఇట్టి కార్మికుల పై వేలాది మంది ఆధారపడి జీవిస్తున్నారు. సుమారుగా ఈ పరిశ్రమ 7 లక్షల మందికి ఉపాధిని కల్పిస్తుంది. ఇలాంటి బీడీ పరిశ్రమపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తున్నాయి. యజమానియాలు కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణి దర్శిస్తూ నిలువు దోపిడీకి గురి చేస్తున్నారు.హార్దికంగా అనేక రకాలుగా కార్మికుల ముక్కు పిండి మరియు ఆర్థిక దోపిడికి పాల్పడుతున్నారు. ముఖ్యంగా దేశాయి బ్రదర్స్ యజమాన్యం కార్మికుల తో వెట్టి చాకిరి చేపిస్తూనే జలగల్లాగా వారి నుండి వేయ్యి బీడీలకు 10/- చొప్పున అదనంగా తీసుకుంటూ శ్రమతోపిడిని చేస్తున్నారు. అలాగే తినుబండరాలు అనేకంగా బీడీ కార్మికులు వంటగదు లలో వారిని శ్రమ దోపిడికి గురి చేస్తున్నారు. ఇట్లా వేల కోట్ల వ్యాపారాన్ని మహిళా బీడీ కార్మికుల నుండి చేస్తూ విరదినం కార్మికులను వేధిస్తున్నారు. ఇప్పటికే పని దినాలు తగ్గి సరిగా పరిశ్రమ నడవక అన్నము రామచంద్ర అంటున్న బీడీ కార్మికులకు ఇది మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లుగా ఉంది. దేశాయి యజమానియం దోపిడీ చేస్తున్న విషయాన్ని పలుదపాలుగా ఆందోళనలు నిరసనలు తెలియజేసిన యజమాని నిర్లక్ష్యంగా వాయిస్తున్న మొండి వైఖరితో ఉంది. తప్ప నివారణ చర్యలు మాత్రం తీసుకోవడం లేదు.

**యాజమాన్యంకె లేబర్ అధికారుల వత్తాసు..?**

కార్మికుల పక్షాన వారి సంక్షేమం కోసం పనిచేసిన జిల్లా కార్మిక శాఖ అధికారులు (లేబర్ అధికారులు )వారి పక్షాన మాట్లాడుతున్నారు. ఎన్నిసార్లు దేశాఈ యజమానియా పై చర్యలు తీసుకోవాలని కోరినప్పటికీ తూతూ మంత్రంగా వ్యవహరిస్తున్నారు. ఉమ్మడి సమావేశంను ఏదో మొక్కుబడి గా నిర్వహించి చేతులు దులుపుకున్నారు. దేశాయి బ్రదర్స్ యాజమాన్యం లేబర్ అధికారులకు దేశయి బ్రదర్స్ యాజమాన్యం తో మీలాకత్ అయినా లేబర్ అధికారులపై చర్యలు తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలనీ వారు విజ్ఞప్తి చేశారు.

**బీడీకార్మికులకు సంగిభవం..!**

తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమిక్ చైర్మన్ తహెర్ బిన్ హందాన్ మాట్లాడుతు తాను బీడీ కార్మికులకు మద్దత్తుగా ఉంటానని దేసాయి బ్రదర్స్ యాజమాన్యం కార్మికులను చేస్తున్నా శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంకు పూర్తి మద్దత్తును ప్రకటించారు.కార్యక్రమం లో తెలంగాణ ప్రగతిశీల బీడీవర్కర్స్ యూనియన్ నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా అధ్యక్షులు ఎం ముత్తేన్న, ప్రధాన కార్యదర్శి ఆర్ రమేష్, ఉపాధ్యక్షులు వి. సత్తేమ్మ, తదితరులు పాల్గొన్నారు.